పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 5 , 2018.

ఈ నెల 15వ తేదీ నుండి 29 వరకు జిల్లాలో జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి విద్యాశాఖ, పోలీసు, రెవెన్యూ, రావాణా, పోస్టల్ శాఖల అధికారులు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్-2 జే.రాధాకృష్ణమూర్తి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని జేసి-2 ఛాంబర్‌లో 10వ తరగతి పరీక్షలు నిర్వహణ గురించి విద్యాశాఖాధికారి, పోలీసు, మున్సిపల్ కమీషనర్‌లు, జిల్లా పరిషత్ సిఇఓ, రవాణా, పోస్టల్, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ -2 జె .రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 301 పరీక్షా కేంద్రంలో 65,768 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా, వీరిలో 65,643 మంది రెగ్యులర్ విద్యార్థులుకాగా, 125 మంది ప్రైయివేటు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అలాగే పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల భద్రత కోసం 73 స్టారేజి పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి తదితర సదుపాయాలు కల్పించాలని, అలాగే విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు ఆయా పాఠశాలలకు, స్టోరేజీ పాయింట్లకు 36 రూట్‌లద్వారా తరలించడానికి అవసరమగు పోలీస్ ఎస్కార్ట్, బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేయడానికి అవసరమగు వాహనాలు, విద్యార్థులు అన్ని పరీక్షా కేంద్రాలకు వెళ్ళడానికి, అనంతరం తిరిగి వారి ప్రాంతాలకు వెళ్ళడానికి అవసరమగు బస్సులు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సబ్ ట్రెజరీలు, పోలీస్ స్టేషన్లలో మాత్రమే పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు భద్రపర్చాలని సూచించారు. వీటి భద్రత కొరకు పోలీసు, టపాలా శాఖల అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 10 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, వాటి వద్ద అవసరమగు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటు వంటి మాల్‌ప్రాక్టిస్, మాస్ కాపీయింగ్‌లకు పాల్పడిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్-2 తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అవసరమైన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు అయ్యేంతవరకు పరీక్షా సమయాలలో వైద్య సిబ్బంది అందబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు చదువు కోవడానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్షల ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి విద్యాశాఖ, పోలీస్ , రవాణా, పోస్టల్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం, జిల్లా పరిషత్ సిఇఓ ఆర్.గోవిందరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.శివపార్వతి, డిపిఆర్ఓ కె.రామమోహనరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివిఎస్‌జి తిలక్, ఉప విద్యాశాఖాధికారి కృష్ణమూర్తి, ఎంపిహెచ్ఇఓ జాన్సన్ రాజు, ఆర్‌టిసి డిఎం భాస్కరరావు, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్లు, ఇతర శాఖల అధికారులు,